ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు రద్దు చేయాలి : సిపిఎం

చిత్తూరుఅర్బన్: ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా చేయతలపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా 'సిటిజన్ అవుట్ రీచ్ ప్రోగ్రాం' నిర్వహణకు సచివాలయ శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చింది. ఇది ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. ఈ కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ ఆదేశాలివ్వాలన్నారు. ఫిబ్రవరి 9 నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. కానీ ప్రభుత్వం తన పథకాలపై ప్రచారం ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు ఫిబ్రవరి 24, 25 తేదీలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. పోలింగ్ ముగింపు తేది మార్చి 13 వరకు ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎటువంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించండి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి యన్.రాజశేఖర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లోని డిఆర్‌ఓ సమావేశం హాల్ నందు సెక్టోరియల్ అధికారులతో నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు నియోజకవర్గాల సంబంధించి పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, తాగునీరు మరుగుదొడ్లు, వెబ్ క్యాసిటింగ్ చేయుటకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నదీ లేనిదీ పరిశీలించి ఆ రిపోర్టును కలెక్టర్ కార్యలయానికి అందజేయాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల లో ఓటు వేసే ఓటర్లు ఓటర్ స్లిప్ తో పాటు రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పోస్ పోర్టు, ఎంప్లాయ్ ఐడి కార్డు, ఏదైనా ఒకటి గుర్తింపు కార్డు తో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి

సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను పంపించాలని తెలిపారు. 8వ తేదీ నాటికల్లా ఓటర్లకు ఓటర్ స్లిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి 1 న, 9 వ తేదీన పి. వి. కె. యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పిఓలకు, ఏ పిఒలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పట్టభద్రులు 23, ఉపాధ్యాయ 8 ఆమోదం

చిత్తూరుఅర్బన్: ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు హరినారాయణ, వెంకటేశ్వర్‌లతో పాటు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో నిర్వహించారు. ఇందులో పట్టభద్రుల స్థానాలకు నామినేషన్ల దాఖలు చేసిన అభ్యర్థులు ఏడుగురి నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురయ్యాయి. ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు 8 మంది నామినేషన్ల ఆమోదించబడ్డాయి.

ఆమోదం పొందిన ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులు

గుర్రం శ్రీరామమూర్తి, చంద్రశేఖర్ , ప్రవీణా పర్వతరెడ్డి, కుట్టుబోయిన బ్రహ్మానందం, పొక్కిరెడ్డి బాబురెడ్డి (పీడిఎఫ్), ధనంజయ శివయోగి, చిన్నరమణారెడ్డి, లక్కు అనసూయమ్మలకు ఉపాధ్యాయ స్థానానికి అభ్యర్థులుగా ఆమోదం లభించింది. పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి నామినేషన్లు ఆమోదం పొందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి(టిడిపి) , నీలం సామ్యూల్ మోసెస్, దాసరన్న మట్టేగుంట కిరణ్, మాదసి జాలారావు, కమ్మిశెట్టి భాస్కరరావు, బొట్టికాయల చంద్రశేఖర్, సన్నా దయాకర్‌రెడ్డి (బిజెపి) పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి (వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ), పేర్నాటి హేమ సుష్మిత, అలివినేని సరిత, అభినవ్ విష్ణు, మీగడ వెంకటేశ్వరరెడ్డి (పీడిఎఫ్), పాలంకరెడ్డి, వీరభద్రాచారి, దొడ్ల శ్రీహరి, పూసల రవి, మక్కెన అంకయ్య చౌదరి, నక్కా దినేష్, చిరిపిరెడ్డి కరుణానిధి, కొమ్ము యోహాను, అప్పంగారి జైపాల్, బుస్సా రాజేంద్ర, మహేంద్రర్‌రెడ్డి ఉన్నారు.

సమస్యలుంటే ఫిర్యాదు చేయండి

చిత్తూరుఅర్బన్ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు నియోజకవర్గ ఉపాధ్యాయుల ఎం ఎల్ సి ఎన్నికలు - 2023 సంబంధించి ఎన్నికల అబ్జర్వర్ గా కోన శశిధర్‌ను నియమించారు. వీరు ఎన్నికల పరిశీల కులు గా గురువారం చిత్తూరు జిల్లా కు విచ్చేశారు. ఎన్నికల అబ్జర్వర్ నెల్లూరు- ప్రకాశం- చిత్తూరు జిల్లాలలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని , ఎన్నికల నిర్వహణ లో సమస్యలు ఫిర్యాదులు ఉంటే ఫోన్ నెంబర్:9391923114 నెంబర్ కు సంప్రదించవచ్చునని, మెసేజ్ పంప వచ్చునని ఓ ప్రకటనలో తెలిపారు.

'స్థానిక' ఎంఎల్‌సిగా సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

'స్థానిక' సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవం అయినట్లే. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా తిరుపతికి చెందిన ప్రముఖ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం 23వ తేది గురువారం నాలుగు సెట్ల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్ ఎదుట దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా తెలుగుదేశం మద్దతుతో చొక్కా ధనంజేయులు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానాలకు దాఖలు చేసిన నామినేషన్లను శుక్రవారం ఎన్నికల పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. సిపాయి సుబ్రమణ్యం నామినేషన్‌న్లు ఆమోదించగా, ధనంజేయులు వేసిన రెండు సెట్ల నామినేషన్ పత్రాల్లో నిబంధనలు అనుసరించి అభ్యర్థి నిర్ధారణకు జతచేయాల్సిన దస్తావేజులు నిర్ణీత సమయం లోపు దాఖలు చేయని కారణంగా ధజంజేయులు నామినేషన్ పత్రాలు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి సిపాయి సుబ్రమణ్యం మాత్రమే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవమయ్యారు.

గుమ్మం మీది.. బొమ్మ మాది..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసీపీ సరికొత్త రాజకీయ పంథాతో ముందడుగు వేస్తోంది. ఎన్నికల కంటే ముందే ప్రజా నాడిని పసిగట్టి, వారి మద్దతును కూడగట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ప్రతి ఇంటిలో వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫొటో ఉండేలా పక్కా రాజకీయ ప్రచారపర్వానికి తెర తీస్తోంది. 'మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ఇంటి గుమ్మాలకు స్టిక్కర్లు వేసేందుకు సిద్ధమవుతోంది. కొత్తగా ఆ పార్టీ నియమించిన గహ సారథులు, సచివాలయల కన్వీనర్లు, గ్రామ, వార్డు వాలంటీర్లు తొందర్లోనే ప్రతి గుమ్మం తలుపు తట్టనున్నారు. ఈ నెల 20వ తేదీనుంచే ఈ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చికి వాయిదా వేసినట్లు సమాచారం. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు వెయ్యి మంది గ్రామ, వార్డు వాలంటీర్లు, 2 వేల మంది గహ సారధులు, 200 మంది సచివాలయ కన్వీనర్లు " మా నమ్మకం నువ్వే జగన్" అంటూ ప్రజా మద్దతు కూడగట్టేందుకు కంకణం కట్టుకున్నారు. వారంతా ఇది వరకే తర్ఫీదు పొందిన సచివాలయ కన్వీనర్ ఇంచార్జ్ ల వద్ద శిక్షణ తీసుకున్నారు. బలవంతమేమీలేదంటూనే ప్రభుత్వ పథకాల లబ్ది పొందిన ప్రతి గుమ్మానికి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అంటించనున్నట్లు సమాచారం. ఆ మేరకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు సచివాలయ కన్వీనర్ల ఇంచార్జి ల వద్దకు చేరుకున్నట్లు తెలుస్తోంది.

ఆ కిట్‌లో ఏమేం ఉంటాయ్..!

ప్రతి నెలా 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో చేపట్టబోయే మా నమ్మకం నువ్వే

జగన్ కిట్ లో ఏముంటాయనేది ఓ సారి పరిశీలిద్దాం. ప్రతి జగనన్న కిట్ లో 200 ఇళ్లకు సరిపడా ప్రచార సామాగ్రి ఉంటుంది. గహ సారధులు ధరించేందుకు 5 బ్యాడ్జిలు, 3 బ్యాగులు, 200 కరపత్రాలు, 200 మొబైల్, గహ స్టిక్కర్లు ఉంటాయి. వాటితో పాటు పెన్నులు, ప్రజా మద్దతు కూడగట్టే 75(స్లిప్పులతో కూడిన) పుస్తకాలు ఉంటాయి.

స్టిక్కర్ల పంపిణీ ఇలా

ఇంటి యజమాని అనుమతితో ఈ స్టిక్కర్లు ప్రతి ఇంటికీ అంటించేలా కార్యాచరణను అధికార పార్టీ ప్రారంభించింది. అయితే, గ్రామం, వార్డుల్లో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన కుటుంబాలు ఉంటాయి కాబట్టి దీన్ని దష్టిలో ఉంచుకుని వలంటీర్లను ముందు పెట్టనున్నారు. ప్రజలకు వలంటీర్ల ముఖాలు సుపరిచితం. అందువల్ల పార్టీ కార్యక ర్తతో పోల్చితే వలంటీర్లకు గ్రామం, వార్డుల్లో చొరవ ఎక్కువ. భిన్న రాజకీయాలతో ఉండే కుటుంబాల్లోకి చొచ్చుకువెళ్లగలిగే అవకాశం వారికి ఉంటుంది. దీంతో వలంటీర్ల సహకారంతో, గహసారథుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా జయప్రదం చేయాలని ఆ పార్టీ ఇప్పటికే తన శ్రేణులకు ఆదేశాలిచ్చినట్లు సమాచారం. ఇది అనధికారిక కార్యక్రమమే అయినా సచివాలయ సిబ్బంది పరోక్షంగా సహకారమందించాల్సి ఉంటుంది.

రాజకీయ లబ్ది ఏంటి?

సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్న అధికార పార్టీ అభివద్ధి పనుల్లో మాత్రం వెనకబడిపోయిందన్న అపవాదు ఉంది. అయితే ప్రభుత్వం నుంచి ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్న పథకాలే తమను గెలిపిస్తాయి అన్న ధీమాలో వైసిపి ఉంది. పథకాలు పొందిన లబ్ధిదారులు ఓటు వేసినా తాము గెలిచిపోతామన్న ధీమా ఆ పార్టీ కార్యకర్తల్లోనూ ఉంది. ఈ క్రమంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ద్వారా ప్రజా మద్దతు కూడగట్టేలా జనాల్లోకి వెళితే ఎలా ఉంటుందో అన్నదే ముందస్తు ప్రణాళిక. అందుకోసం గ్రామ, వార్డుల్లో రోజూ తిరుగుతుండే వలంటీర్లను ముందు పెడితే జనం నాడి తెలిసిపోతుందని అంచనావేస్తున్నారు. గ్రామాల్లో గానీ, వార్డుల్లో గానీ ఎక్కడైనా స్టిక్కర్లు అంటించే క్రమంలో విముఖత చూపే వారు, సుముఖత చూపే వారు ఎంతమందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో గహ సారధులు, సచివాలయ కన్వీనర్లు నయానో, భయానో ప్రజా మద్దతు కూడ గట్టేందుకు, పార్టీ ప్రచారానికి ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానమే తప్పనీ, ఏదైనా ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలనీ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని దొడ్డి దారిన ప్రజా మద్దతు కూడగట్టడం సబబు కాదని ప్రతి పక్ష పార్టీలు మండిపడుతున్నాయి.

రాష్ట్రానికి కోతలు.. అదానీకి రాయితీలు..

కేంద్ర బడ్జెట్ తీరుపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - రేణిగుంట

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివద్ధికి నిధులు కోత విధించడం... మోడీ సన్నిహితుడైన అదానికి రాయితీలు కల్పించడం... ప్రజలపై పన్నుల భారాలు వేయడాన్ని నిరసిస్తూ.. రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు వెంకటరమణ, శివానందం, నరసింహారెడ్డి, సెల్వరాజ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు, రైల్వే, ఎయిర్‌పోర్టు, వాడరేవులు, గనులు, బ్యాంకులను, ప్రభుత్వ సంస్థల ఆస్తులను కార్పొరేట్ సంస్థలైన ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రాజెక్టులకు, వ్యవసాయానికి, విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయించకుండా కోత విధించిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఆంధ్రా ప్రజలకు ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని వైసిపి, టిడిపి, జనసేన పార్టీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి న్యాయం జరిగేంత వరకూ సిపిఎం పోరాడుతుందన్నారు. దిలీప్ భాషా, సత్య శ్రీ, ఈశ్వరి, లక్ష్మీ, కష్ణ, పద్మమ్మ, కిషోర్, నరసింహారెడ్డి, సెల్వరాజ్, శివానందం, వెంకటరమణ పాల్గొన్నారు.

27న 'నిధి ఆప్కే నికేట్'

చిత్తూరుఅర్బన్ : ఈ నెల 27 న చిత్తూరు నందు నిధి ఆప్కే నికేట్ 2.ఓ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగస్తుల భవిష్య నిది సంస్థ రీజనల్ కమీషనర్ డాక్టర్.జ్ఞానేంద్ర కుమార్ కనేజియా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగస్తుల భవిష్యనిది సంస్థ (ఈ పి ఎఫ్ ఓ) యొక్క వినియోగదారుల సమస్యల పరిష్కరించేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తోదని, ప్రతి నెల 27 న వివిధ జిల్లాలో నిధి ఆప్కే నికేట్ 2.ఓ జిల్లా అవగాహన, ఓట్ రిచ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

17 నుంచి జార్ఖండ్‌లో ఇప్టా జాతీయ మహాసభలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మార్చి 17 నుంచి నాలుగు రోజుల పాటు జార్ఖండ్ రాష్ట్రంలో ఇప్టా జాతీయ 15వ మహాసభలు జరగనున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచులయ్య తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఇప్టా జాతీయ మహాసభల పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, ఎం.శ్రీనివాసులు, జి.నాగరాజు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిపోలో షాపుల నిర్వహణకు టెండర్లు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి జిల్లాలోని ఆర్‌టిసి డిపోల్లో షాపుల నిర్వాహణకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి టి.చెంగల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి శ్రీవారి బస్టాండులో 16, శ్రీనివాస బస్టాండులో 10, ఏడు కొండల బస్టాండులో 2, కమర్షియల్ కాంప్లెక్స్‌లో 8, భాకరాపేటలో 2, పుత్తూరు 5, శ్రీకాళహస్తి 6, సత్యవేడు 1, కోట7, నాయుడుపేట 7, గూడురు 3, వెంకటగిరి 7, రంగంపేట 2, చంద్రగిరి 1, పాకాల 4, నేంద్రగుంట 1, నాగలాపురం 4 షాపులకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు మార్చి 3వ తేది మధ్యాహ్నం 2 గంటలోపు టెండర్లు వేయాలని, అదేరోజు టెండర్లు ఓపెన్ చేస్తామని వెల్లడించారు.

3-7 తేదీల్లో తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుమల : శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3 నుండి 7వ తేదీ వరకు జరగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 4న రుక్మిణి సమేతంగా శ్రీకష్ణస్వామి అవతారంలో, మార్చి 5న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు, నాలుగో రోజు మార్చి 6న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 7వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసింది.

తాళపత్రాలను కంప్యూటరీకరించాలి : ఈవో

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తాళ పత్రాలను కంప్యూటరీకరించాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్వీ గోసంరక్షణ శాలలో నిర్మిస్తున్న నెయ్యి తయారీ ప్లాంట్ భవనాలు, యంత్రాల ఏర్పాటు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో శుక్రవారం ఆయన సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా యోగ శాస్త్రాన్ని, అందులో దాగి ఉన్న విజ్ఞానాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. తిరుమలలోని నాద నీరాజనం వేదికపై ప్రసారం చేసిన యోగ దర్శనం కార్యక్రమానికి వీక్షకుల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన చెప్పారు. యోగ వల్ల కలిగే ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఇంకా వెలుగులోకి రాని తాళపత్రాలను స్కానింగ్ చేసే ప్రక్రియను వేద విశ్వవిద్యాలయం వేగవంతం చేయాలన్నారు. ఎస్వీబీసి యూట్యూబ్ లో ఆరోగ్యం, ఆహారం, జ్ఞానం, విజ్ఞానానికి సంబంధించి అంశాలపై నిపుణుల చేత ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయాలన్నారు. టీటీడీలో రికార్డుల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్లను త్వరగా ఖరారు చేసేలా ఏర్పాట్లు చేయాలని ఈవో చెప్పారు. తిరుమలలో ఉద్యానవనాల నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండాలని, కొత్తగా ఉద్యానవనాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమి చదును కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బర్డ్ ఆసుపత్రిలో స్మైల్ ట్రైన్, కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆదేశించారు. శ్రవణం ప్రాజెక్టును ఇకపై బర్డ్ ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో లు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహ కిషోర్, ఎస్వీబీసి సిఈవో షణ్ముఖ కుమార్, ఎఫ్ఎసిఎవో బాలాజి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

- 2024లో చంద్రబాబు నాయుడే సిఎం
- 'యువత'తో నారా లోకేష్ ముఖాముఖి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో మన రాష్ట్రం నుంచి తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తామని, నిరుద్యోగులు వలస పోకుండా ఉపాధి చూపిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. శుక్రవారం రేణిగుంట- తిరుపతి మార్గంలోని అంకుర ఆసుపత్రి సమీపంలో యువతీ యువకులతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. వారు అడిగిన ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానం ఇస్తూ టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా కొత్త పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 15 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రద్దు చేసిన అన్న క్యాంటీన్లు 100 రోజుల్లో తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన కాకుండా వారి చదువుకు సరిపోయేంత స్కాలర్‌షిప్ ఇస్తామన్నారు. నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు



ఉపాధి కోసం వెళ్లకుండా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని గుర్తు చేశారు అందులో రిలయన్స్, అమర్ రాజా కంపెనీ ఇతర సెల్ కంపెనీలు వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఇతర రాష్ట్రానికి వెళ్లిపోయిన పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకొస్తామన్నారు.

శెట్టిపల్లి భూసమస్య పరిష్కరిస్తాం

టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే శెట్టిపల్లి భూసమస్య పరిష్కరం చేస్తామని ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని అంకుర ఆసుపత్రి సభలో బాదితులు కలిశారు. శెట్టిపల్లి సమస్యపై తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ఆధ్వరంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్‌కు అర్జీ ఇచ్చారు. శెట్టిపల్లి బాధితుడు కంచి రాజేంద్ర మాట్లాడుతూ 250 మంది రైతులు, 3000 మంది ఇండ్ల స్థలాల వారు ఉన్నామని, ప్రభుత్వం రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయగా ఎన్నో పర్యాయాలు కలిసిన పిమ్మట శాశ్వత పరిష్కారం కొరకు తమ భూములు స్థలాలను ల్యాండ్ పూలింగ్ చేసిందన్నారు. 2019, ఫిబ్రవరి 15న జీవో ఇచ్చి పనులు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటినుంచి ఇప్పటివరకు వైసీపీ ఎమ్మెల్యేలను ఎన్నిసార్లు కలిసిన ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన జీవో అని, ఏదో ఒక్క కారణాలతో ఆలస్యం చేస్తున్నారే కానీ సమస్య పరిష్కరించలేదని తెలిపారు. 3000 మంది బాధితులు ఇంటి బాడుగుల కట్టలేక కుటుంబ పరిస్థితి సరిలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాధితులు కంచి రాజేంద్ర, దొరబాబు, చంద్రారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, సూరి తదితరులు ఉన్నారు.

ఎన్నికల పరిశీలకులను కలిసిన కలెక్టర్, జేసి

చిత్తూరుఅర్బన్ : స్థానిక ఆర్అండ్‌బి అతిధి గహం నందు జిల్లా కు విచ్చేసిన ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల అబ్జర్వర్లును కోన శశిధర్ , ఎస్.హెచ్. భాస్కర్ కాటమనేనిని ఆర్.ఓ., జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, స్థానిక సంస్థల ఎన్నికల ఆర్.ఓ., జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిసారు.

'విజయ' డయాగ్నోస్టిక్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

దేశంలో అత్యంత విశ్వసనీయ డయాగ్నోస్టిక్ సంస్థల్లో ఒకటైన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ తన 125వ కేంద్రాన్ని తిరుపతిలో శుక్రవారం ప్రారంభించింది. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఆ కేంద్రం వద్ద విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ చైర్మన్ డాక్టరు సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ హెల్త్‌హబ్‌గా వెలుగొందుతున్న తిరుపతిలో తమ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం 200 కిలోమీటర్ల పరిధిలోని స్థానికులు, పొరుగు జిల్లా నుంచి వచ్చే వారి వైద్య అవసరాలకు అనుగుణంగా సరసమైన ధరలకు వైద్యసేవలను అందిస్తుందన్నారు. 15వేల చదరపు అడుగుల భారీ పార్కింగ్ స్థలంలో, 200 మందికిపైగా సాంకేతిక నైపుణ్యం కల్గిన నిపుణులు ఉన్నారన్నారు. పరీక్ష నమూనాలను జాగ్రత్తగా సేకరించడం నుంచి సకాలంలో నివేదికలను అందించడం వరకు, దోషరహిత సేవను నిర్ధారించడానికి పూర్తి ప్రక్రియ స్వయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విస్తృత బోర్ 3టి ఎంఆర్ఐ, మల్టీ డైమెన్షనల్ సిటి, గామా కెమెరా, పూర్తి ఆటోమేటెడ్ ల్యాబ్, డిజిటల్ మామోగ్రఫీ వంటి అత్యాధునిక పరికరాలతో, ప్రాథమిక రక్తపరీక్ష నుంచి పూర్తిస్థాయి రోగ నిర్ధారణ పరిశోధనలు, అరుదైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష అందించబడతాయన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ఇక్కడ వైద్యులు, సాంకేతిక నిపుణుల బృందం పని చేస్తారన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో అత్యంత నాణ్యమైన డయాగ్నోస్టిక్ సేవలు అవసరమని భావించామన్నారు. విజయ డయాగ్నోస్టిక్ గత 4 దశాబ్దాలుపైగా నమ్మకాన్ని కలిగి, నాణ్యత, విశ్వసనీయత, సమగ్రతకు ప్రసిద్ధి చెందిందన్నారు. అందరికి అనుకూలమైన ధరలకు సేవలను అందించడమే తమ లక్ష్యమన్నారు. సిఈవో సుప్రితారెడ్డి మాట్లాడుతూ సంపూర్ణమైన రోగుల సంరక్షణను అందించడంలో తమ నిబద్ధ దిశలో ఒక ముందడుగు వేస్తున్నామన్నారు. తిరుపతి చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

త్వరితగతిన వినతులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-వీకోట: ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించి ప్రజలనుండి వచ్చే వినతులను త్వరిత గతినన పరిష్కరించాలని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని ఓగు, ఎస్ బండపల్లి గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. రాబోవు వేసవిని దష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయ పరిధిలోని వాలంటీర్ల సహకారంతో ప్రతి కుటుంబంలో అర్హులందరికీ ప్రభుత్వ లబ్ధి చేకూర్చాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు పంచాయతీల పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని ఛైర్మన్ దష్టికి తీసుకొచ్చారు.

బడ్జెట్‌కు అనుగుణంగా ఉపాధి పనులు

ప్రజాశక్తి-పాలసముద్రం: లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా ఉపాధి హామీ పనులను ఎంపిక చేసుకోవాలని ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీవో బాల, జేఈ అనూష ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీడీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పంట కాలువ పునరుద్ధరణ, చెరువులో పూడికతీత, ఉద్యానవన పంటల సాగు, భూగర్భ జలాల పెంపొందింపు తదితర పనులను చేపట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు పెంపుకోవచ్చని, బీడు భూములను సాగులోకి తీసుకురావచ్చని వివరించారు. దీనిపై వాలంటీర్లు, ఉపాధిహామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పనులను నాణ్యతగా చేయించాల్సిన బాధ్యత సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-పులిచెర్ల: నాయకులు, కార్యకర్తల సమన్వయంతో నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ వంకాయలపాటి వారిపల్లిలో శుక్రవారం మండల స్థాయి టీడీపీ సమావేశానికి చల్లా రామచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3, 4 తేదీల్లో పులిచెర్ల మండలంలో నారా లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. కొమ్మిరెడ్డిగారిపల్లి, కొత్తపేట మంగళంపేట, పులిచెర్ల, గేటుకాడ బెస్తపల్లి, పెద్ద బెస్తపల్లి, వంకాయలపాటి వారి పల్లి, కల్లూరు మీదుగా పీలేరు నియోజకవర్గానికి చేరుకుంటారన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. నాయకులు రామనాథం నాయుడు, మురళీధర్ నాయుడు, ఉయ్యాల రమణ, కుమార్ రెడ్డి, బండ్ల రమేష్, వెంకటముని నాయుడు, గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు దళితులకు అందేలా కృషి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను దళితులందరికీ అందేలా కృషి చేస్తానని ఏఎంసీ వైస్‌ఛైర్మన్ ఎం.గోపి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు వైసీపీ శ్రేణులతో కలిసి వైస్‌ఛైర్మన్ దళిత గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ దళితుల అభివద్ధే జగనన్న లక్ష్యమని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల ఖాతాల్లో జమచేసి ఆర్థికాభివద్ధికి కషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తెలిపారు. దళత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. వ్యవసాయరంగంలో దళితులకు అండగా ఉంటూ, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్ వైస్‌ఛైర్మన్‌గా ముందుంటానని పేర్కొన్నారు. పార్టీ సేవలను గుర్తించి తనను ఏఎంసీ వైస్‌ఛైర్మన్ స్థాయికి చేర్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి రుణపడి ఉంటానని అన్నారు.

రెవెన్యూ సమస్యలపై ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలో రైతుల నుండి రెవిన్యూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరి డివిజన్ ఆర్డీఓ సుజనా తెలిపారు. శుక్రవారం పాలసంద్రం రెవిన్యూ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. రెవిన్యూ సిబ్బందితో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించకుండా చూడాలని తెలిపారు. గ్రామ సచివాలయంలో రైతుల నుంచి వచ్చిన సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని సూచించారు. తహశీల్దార్ మండల పరిధిలోని ఆర్బీకేలను, గ్రామ సచివాలయాలను నెలకొకసారి పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధు బాబు, కిషోర్, వీఆర్వోలు శ్రీనివాసులు, శంకర్, తంగరాజ్, సాధు పాల్గొన్నారు.

ఆక్వాతో యువతకు ఉపాధి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ఆక్వాపై ప్రత్యేక దృష్టి సారించి యువతకు ఉపాధి కల్పిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె వైసీపీ నాయకురాలు కృపాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జగనన్న ఫిష్ మార్కెట్‌ని ఎంపీపీ లతబాలాజీతో కలిసి కృపాలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగానికి పెద్ద పీట వేయడమే కాకుండా మండల కేంద్రాల్లో జగనన్న ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడానికి కృషి చేస్తోందన్నారు. ఫిష్ మార్కెట్ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాలకు సముద్రపు చేపలు సరసమైన ధరలకే అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. అనంతరం

ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ జగనన్న పిష్ మార్కెట్లకు ప్రభుత్వమే చేపలను పంపిణీ చేస్తోందని, అదే విధంగా గ్రామీణ ప్రాంత చెరువుల్లోని అన్ని రకాల చేపలను ప్రభుత్వమే కొనుగోలు చేసి జగనన్న ఫిష్ మార్కెట్లకు తరలించి ఆక్వా రైతులను ఆదుకుంటుందని గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగా జగనన్న ఫిష్ మార్కెట్‌ని ప్రారంభించి, ప్రభుత్వం పంపిణీ చేసిన సముద్ర చేపలు, రొయ్యలు, పీతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు మోహనకుమారి, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌రాజు, చందురాజు, వెంకటరత్నం, ధనశేఖర్ వర్మ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, దాము, పురంధర్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు, నిరక్షరాసులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారికి ఉపయోగపడేలా చేయాలని ఎస్సై శ్రీనివాసరావు, తహశీల్దార్ ఇన్బనాధన్‌లు కోరారు. మండల కేంద్రం గంగాధరనెల్లూరు జాతీయ సమాచార హక్కు చట్టం యూనియన్ ఉపకార్యాలయాన్ని శుక్రవారం ఎస్సై, తహశీల్దారులు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఖచ్చితమైన వివరాలు పొందుపరచాలన్నారు. ఆర్‌టిఐ యూనియన్ ఏర్పడినప్పుడు సభ్యులు ఒకరిద్దరు మాత్రమే ఉండేవారని, నేడు 100 మందికి పైగా ఉండడం సంతోషదాయక మన్నారు. సమాచార హక్కు చట్టం ఉపయోగాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడానికి

సిబ్బంది కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, జాతీయ సమాచార హక్కు చట్టం ప్రెసిడెంట్ బండి పట్టాభి రెడ్డి, పలువురు యూనియన్ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

వెండి కిరీటాలు బహుకరణ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామికి బొమ్మాయిపల్లి ఈశ్వర్ నాయుడు వెండి కిరీటాలు ఆలయ కార్యనిర్వహణాధికారి మునిరాజుకు అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ కోరిన కోర్కెలు నెరవేర్చే స్వామి మొగిలీశ్వర స్వామి అన్నారు. స్వామిని కొలిచే వారు కష్టాల నుండి బయటపడతారని అన్నారు. దాదాపు రూ.2 లక్షల విలువైన వెండి కిరీటాలను బహుకరించినట్లు ఆయన తెలిపారు. ఈశ్వర్ నాయుడు కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఆదిదేవుడు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలో స్వయంభుగా వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామికి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై ఆదిదేవుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా నల్లగంపల్లి కెఎన్ఎన్ ఫుడ్స్ అధినేత నరసింహులు నాయుడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అలాగే రాత్రి చంద్రప్రభ వాహనంపై శివపార్వతులు భక్తులకు దర్శన మిచ్చారు. ఉభయధారులుగా కురుమయ్య పల్లి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. మొదట స్వయంభు మొగిలేశ్వర స్వామికి పూజలు చేసి, ఉత్సవ విగ్రహాలను అలంకరించి వాహనాలపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గత 11 రోజులుగా వైభవంగా జరిగినవి. శుక్రవారం ధ్వజారోహణంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసినవి. ఆలయ వంశపార ధర్మకర్త విజయ్ కుమార్, కార్యనిర్వహణాధికారి మునిరాజులు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠశాలే కీలకం

ప్రజాశక్తి-పలమనేరు: విద్యార్థులు బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే పాఠశాలలే కీలకమని మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి పేర్కొన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సిఆర్‌సి జాయింట్ సెక్రటరీలకు, సిఆర్‌పిలకు ఈనెల 28వ తేదీ జరగబోయే 'జాతీయ సైన్సుడే' కు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ అనేది అపరిమితమైన జ్ఞానాన్ని పంచుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులు శాస్త్రీయ దృ కృథంతో నిరంతరం ఆలోచించే విధంగా ఆసక్తిని

పెంచడంలో గురువులు పూర్తి స్థాయిలో కషి చేయాలని తెలిపారు.

నూతన వధూవరులకు అభినందనలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని బెలుపల్లి పంచాయతీ పరిధిలోని పట్నిపల్లి కల్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానంలో లక్కనపల్లి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శరణ్ కుమార్ పెళ్లికి లక్కనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కె.క్రిష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీఆర్ఓ వెంకటేష్, డిజిటల్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విద్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ శేఖర్, వీఆర్‌వి మణి, మహిళా పోలీస్ ప్రియ, వైకాపా నాయకులు మణిరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేంద్ర, రమేష్ రెడ్డి, గోవింద్ రెడ్డి, మాజీ యంపిటిసి వాసు, ఓబుల్ రెడ్డి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హార్వర్డ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక రామ్‌నగర్ కాలనీలోని హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు కష్ణ ఆటపాటలతో సందడి చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యానికి అవధానం ఆభరణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగు భాషా ప్రక్రియల్లో అవధానానికి ప్రత్యేక స్థానం ఉందని సరస్వతీ పుత్రులు, పంచసహస్రావధాని మేడసాని మోహన్ అన్నారు. శుక్రవారం విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని జాతీయ సంస్కత విశ్వవిద్యాలయ సమావేశ మందిరంలో నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా మూడు రోజుల పాటు అవధాన కళానిధి, శతావధాని ఆముదాల మురళీచే సంపూర్ణ శతావధానం ఘనంగా ప్రారంభమైందని నిర్వాహకులు తెలిపారు. విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఉపకులపతి జీఎస్ఆర్ కష్ణమూర్తి, కాలిఫోర్నియాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జువ్వల మోహనరామిరెడ్డి, లింగుట్ల రమేష్ నాథ్, కొప్పవరపు వారసులు మా శర్మ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగంలో అత్యంత క్లిష్టమైన, కష్టమైన ప్రక్రియ అవధానమన్నారు. ప్రాచీన కవులు సైతం

చేయలేని అవధానం నేడు ఆముదాల మురళి చేయడం విశేషమని, ఒక పక్క సజన, మరోపక్క ధారణతో ఒత్తిడిలో సైతం పచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం అవధాన ధారణకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్.మన్నవ గంగాధర ప్రసాద్, ఏనుగు అంకమ నాయుడు, వేమూరి జయరాం ప్రసాద్, నెమిలేటి కిట్టన్న లతో పాటు పలువురు కవులు, రచయితలు, అవధానులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు నిర్మూలించాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని పుత్తూరు సెబ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సీఐ కష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ విద్యా డిగ్రీ కళాశాల, హిమజ డిగ్రీ కళాశాలల్లో తిరుపతి సెబ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు గంజాయి, మద్యం, గుట్కా వంటి మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలతో ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, రవి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏప్రిల్ ఆరో తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే జగన్ ప్రభుత్వం కూడా భవన నిర్మాణ రంగ కార్మికులను చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి నవరత్నాలకు వాడుకుంటుందని ఆరోపించారు. జీవోలు 12, 14 తెచ్చి కార్మికులకి తీవ్రమైన అన్యాయం చేస్తోందని వాపోయారు. ప్రమాదవశాత్తు చనిపోయిన భవన నిర్మాణ

కార్మికులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, సంక్షేమ నిధిని అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఢిల్లీ నడి వీధుల్లో పెద్ద ఎత్తున కార్మికుల తరలివచ్చి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలయ్య, ఎన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గంగవరం: బెంగళూరు, చెన్నై రహదారిలోని గంగ్రాజు పల్లి పంచాయతీ మర్రిమాకులపల్లి సమీపాన శుక్రవారం లారీ, కారు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. అనంతరం స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో పరిశీలించగా కారులో కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా... బెంగళూరు నుండి చెన్నైకి వెళ్తున్న లారీ, కారును ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో కారు డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు ముందుభాగం నుజ్జయింది. వెంటనే కారులోని వ్యక్తులు దిగి తప్పించుకొని పరారైనట్లు పోలీసులు తెలియజేశారు. కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలియజేశారు.

మరో ఘటనలో ఇద్దరికి...

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన కార్వేటినగరం మండపం వీధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా... కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని పద్మసరస్సు ఎస్టికాలనీ ఉదయకుమార్ (27) కుటుంభ సభ్యులతో కలిసి సొంతపనుల నిమిత్తం కార్వేటినగరం గ్రామానికి చేరుకుని గాండ్లమిట్ట కూడలిలో ద్విచక్రవానంపై కూర్చొని ఉండగా పచ్చికాపల్లం నుంచి చిప్స్ లోడుతో వస్తున్న టిప్పర్ అతి వేగంగా దూసుకొచ్చి ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో సునీత (22) కు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఉదయ్‌కుమార్ టిప్పర్ ముందు చక్రం దగ్గర ఇరుక్కొని సుమారు 5 వందల మీటర్ల దూరం వరకు రోడ్డుపై లాక్కెళ్లడం జరిగింది. దీంతో అతని రెండు కాళ్లకు తీవ్రమైన గాయాలయ్యాయి. అప్పటికే లారీకింద ఉన్న ఉదయకుమార్ ప్రాణాలతో బయటకు రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుని 108 వాహనంలో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అలాగే తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న సునీతను సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్.ఐ. దస్తగిరి హుటాహుటిన పోలీస్ వాహనంలో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ తప్పతాగి నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని అక్కడి వారు తెలిపారు. అయితే తీవ్రగాయాలైన సునీత పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనం నుజ్జు నుజ్జు అయ్యాయి. కారు యజమానికి స్వల్ప గాయాలయ్యాయి. అంతేకాకుండా పాడి ఆవు కూడా మతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి-కార్వేటినగరం: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారి ఆర్కేవీబీ పేట సమీపంలోని ఇందిరా కాలనీలో చోటు చేసుకుంది.

PUBLIC NOTICE

My client A.G.Umapathi, S/o A.K.Govinda swamy, resident of D.No.2-35D, Raja Street, Nagari Town and Municipality, Chittoor district, he lost the his original link document No. 1456 of 1986, Dated 06-10-1986 registered at Nagari SRO in the name of P.k.Ramaswamy S/o P.Kristappa Mudali of chintalapatteda of Nagari. The original link Document No.1456 of 1986 Dated 06-10-1986 was lost during in proceeding to Nagari and he gave police complaint at Nagiri police station and they have been traced sincere efforts to trace out the missing Document No.1456 of 1986 Dated 06-10-1986 but in vain. If anybody finds the above original link document, please hand over the same to me or to my client A.G.Umapathi, S/o A.K.Govindaswamy and we will give some award within one week.

SCHEDULE: Chittoor District, Sri Balaji Registration District, Nagiri sub district, Nagiri Mandal No.83 Gundaraju Kuppam Village Accounts Sy.No.274/2, vacant site an extent of AC. 0.051/4 cents out of AC.02.34 cents etc.

G.MADHUSUDHANA REDDY
Advocate, Dr.No.18-4-75,Railway Colony, Tirupati. Cell No. 9440934263

IN THE COURT OF THE PRL. SUBORDINATE JUDGE AT PONNERI, Tamil Nadu
HMOP.NO. 170/2022

Boopesh Kumar,
S/o G.Nehru,
No.3/21,Perumal Koil Street,
Irulipattu Village, Azhinjivakkam P.O
Ponneri Taluk, Thiruvallur District,
Tamil Nadu ......Petitioner

-Vs-

Mrs.Saridha Devi,
D/o C.Chandra Sekhar,
No.25/30,Valliappa Nagar,
Greamspet,Chittoor,
CITR Collectrate,AP.517001
....Respondent

Please take notice that the in the above case the Hon'ble Prl Sub-Judge Ponneri has ordered Publication notice to you returnable on before 16/03/2023 at 10.30 A.M

Hence, I hereby call upon you to present before the said court on 16.03.2023 at 10.30 A.M failing which the matter will be decided on its merits.

Dated at Ponneri this the 23rd day of Febraury 2023-02-23

G.SURYAPRAKASH,B.A.,B.L
Advocate,
Cousel for petitioner

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
ARC No.123/2021

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mrs. V.Sravani & Others ...Opponents

Notice to Opponents 1, 2 & 5

1) Vallivedu Sravani W/o V.Balakrishna Rao a/a 29 Years, D.No.14-14, P.C.Yallampalli Village, Puthalapattu Post & Mdl., Ctr Dist.,
2) Vallivedu Balakrishna Rao S/o V.Venkata Ramaiah, a/a 43 Years, D.No.14-14, P.C.Yallampalli Village, Puthalapattu Post & Mdl., Ctr Dist.,
5) Puligundla Ekantha W/o K.Gopinath, a/a 34 Years, W/as School Assistant (Physical Education), Z.P.High School, M.Bandapalli, Puthalapattu Post & Mdl., Ctr Dist.)

Please take notice that the above Dispute is posted to **25.03.2023** for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hg Date: 25.03.2023

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 94400 95932

IN THE COURT OF THE MACT CUM II ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD, O.P.NO.648 OF 2021

Between:
J. Siva Krishna Kumari & others .. **Petitioner**
AND
Pandiyan & others .....**Respondents**

To
1. Thavamani, S/o: Subramani, age: 52 years, Occ: Lorr owner, R/o: 27-813, Janakarpalli, Chittoor Dist, A.P.-517001 **..R2**

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to 28-03-2023 for your appearance you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through and advocate failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY,
ADVOCATE,
Plot No:36/ 1 #3-125/36, Shanthinagar Colony, Uppal Hyderabad-39

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE : CHITTOOR
G.W.O.P.NO. 359 OF 2022

BETWEEN:
1. P. Siddarth son of Padarthi Sriram, Hindu, aged about 17 years, Student.
2. P. Vivaan son of Padarthi Sriram, Hindu, aged about 10 years, student. Both are minors, respresented by their next friend guardian father Padarthi Sriram son of Late Krishnama Naidu.
3. Padarthi, Sriram son of Late Padarthi. Krishnama Naidu, Hindu, aged about 49 years, Business,

All are residing at Door No.10-13-487, Reddy Colony, Tirupati Town and Urban Mandal, Tirupathi district, A.P. ....Petitioner

AND

-Nil- ......Respondent

GENERAL PUBLIC NOTICE

The Padarthi. Sriram filed a petition to Grant per mission to the minors P. Siddarth son of Padarthi Sriram, and P. Vivaan son of Padarthi Sriram, (petitioners No:1 & 2) to alienate the petition schedule property to the prospective purchasers, This notice is hereby issued to the respondents regarding the institution of this petition. If any person has any objection to the grant of permission to the minors to alienate the petition schedule properties, then he/she should appear in the Hon'ble court on : 14.03.2023 at 10.30 a.m., eitherin person or through an authorized agent or advocate for filing objections failing which the petition shall be decided in accordance with the law.

SCHEDULE

1st item : In Chittoor district -Sri Balaji registration district - Tirupati - Renigunta sub - district - Tirupati urban mandal - Tirupati Municipal corporation area Acs. 77.67 cents or 0.314 hectors in survey No. 220/1B2, 220/1B1B, 220/1B1C, 220/1B1D and 220/1B1E of Thimminaidupalem village accounts bounded on : East : Land in survey No. 220/2; West : 20 feet width road; North: land in survey No. 347; South: land in survey No. 220/1C of others; within these boundaries Acs. 77.67 cents.

2nd item : In Chittoor district - Sri Balaji registration district, Tirupati - Tirupati sub district - Tirupati urban mandal - Tirupati town - municipal corporation ward No.18, Khadi colony residential area - Tirupati town and munipal corporationa area - ward No.18, Khadi colony an extent of 3089 square feet or 343.22 square yards in survey No. 479/2 bounded on : East :30 feet width road leading to Prasanth Ngar; West : site of others; North: Khadi colony main road; South: property of others winthin these boundaries

East to west southern side 59 feet or 17.983 mts. East to west northern side 54 feet or 16.459 mts. North to south eastern side 61.3 feet or 18.669 mrts. North to south western side 61 feet or 18.592 mts.total 3445 square feet or 382.77 square yards site.

Date of hearing : 14.03.2023.

Sri.K.MURALI REDDY,
Sri K. PRAVEENKUMAR,
ADVOCATES/CHITTOOR